ఉద్యోగుల గర్జన

(మొదటి పేజీ తరువాయి)

ఆరున్నుల చేస్తూ కట్టడికి ప్రయత్నాలు చేశారు. ఇన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగులదే పైచేయిగా మారింది. పోలీసులు విశ్వ ప్రయత్నం చేసినా ఉద్యోగులపై పోలీసులు ఏమాత్రం పట్టు సాధించ చలేకపోయారు. అంచనాలకు మించి ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు రావడంతో వారిని అదుపు చేసే పరిస్థితి లేక పోలీసులు చేతులెత్తేశారు. విజయవాడలోని ఎన్‌జీవో హోం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన ఉద్యోగులు మీసాల రాజారావు వంతెన మీదుగా టీఆర్‌టీసీ రోడ్డుకు చేరుకున్నారు. సభాప్రాంగణమైన టీఆర్‌టీసీ రోడ్డు లోని అన్ని మార్గాలు ఉద్యోగులు, ఉపాధ్యా యులు, కార్మికులతో కిక్కిరిసి పోయాయి. పీఆర్సీ జీవోలను రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జీవోలను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఆణచివేత ధోరణికి ప్రభుత్వం ప్రయత్నిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతంగా నిర్వహిస్తామని, తమ హక్కులు సాధించేవరకు విశ్రమించేది లేదని ఉద్యోగులు స్పష్టం చేశారు. అర్ధరాత్రి దిడుదల చేసిన పీఆర్సీ జీవోలను రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ న్యాయమైన హక్కుల కోసం తాము ఉద్యమిస్తుంటే తీవ్రవాదుల కంటే దారుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రెండ్లీ ప్రభుత్వమంటూ తమను రోడ్డెక్కించారని ఆవేదనవ్యక్తంచేశారు.తాము పాకిస్థాన్‌లో లేమని ఏపీలోనే ఉన్నామని ఎందుకీ అణచివేత అంటూ ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని తమ డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ నేత బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వాధినేతగా ముఖ్యమంత్రి ఉద్యోగులను చర్చలకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. జేఏసీ నేతలు వెంకట్రామి రెడ్డి, నూర్య నారాయణ, బొప్పరాజు వెంకటేశ్వర్లు, హృదయ రాజు తదితరులు మాట్లాడుతూ ఇది బల ప్రదర్శన కాదని ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే కార్యక్రమంగా పేర్కొన్నారు. ప్రభు త్వం దిగి వచ్చేంత వరకు సీపీఎస్ రద్దు చేసేంత వర కు ఆందోళనలను కొనసాగిస్తామన్నారు. సమ్మె వల్ల ప్రజలకు ఏమాత్రం అసౌకర్యం కలిగినా ఆ బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఉద్యో గుల ఉద్యమం అంటే ప్రభుత్వానికి తెలియాలనే తమ ఎత్తా చూపించామని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల సంఘాలుగా చర్చలకు వెళ్లకుండా పరిపక్వత లేదని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ఉద్యమం వెనుక ఎవరూ లేరని లక్షలాది మంది ఉద్యోగులే తమకు అండ, దండ అని పేర్కొన్నారు.

5 నుంచి సహాయ నిరాకరణ.. 7న సమ్మెకు దిగుతాం..

సభ వేదికగా ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చాయి. ఈ నెల 5వ తేదీ నుంచి సహాయ నిరాకరణకు దిగనున్నట్లు ప్రకటించాయి. అప్పటికీ ప్రభుత్వం దిగి రాదట్టయితే 6 అర్ధరాత్రి అంటే 7వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లనున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఉద్యోగుల ఉద్యమం అంటే చూపిస్తామని ప్రభుత్వానికి కనువిప్పుకలిగిస్తామని హెచ్చరికలు జారీచేయాయి. గంటల కొద్దీ సచివాలయంలో తమను వేచిఉంచి పూర్తిస్థాయిలో చర్చలు జరపకుండా అవమాన పర్చారని నిప్పులు చెరిగారు. తమ ఉద్యమంలో త్వరలోనే విద్యుత్, ఆర్టీసీ ఉద్యోగులు కూడా పాల్గొననున్నట్లు జేఏసీ నేతలు పేర్కొన్నారు.

మళ్లీ చర్చలకు పిలవండి

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదింపులు చేయండి. వారి మనోభావాలను తెలుసు కనే ప్రయత్నం చేయండి అని సజ్జల, బొత్సకు సూచించినట్లు తెలుస్తోంది.

నాతో క మార్చేవెట్టండి

ఉద్యోగులకు కొత్త పీఆర్సీలో చేయగలిగినంత సహాయం చేశాం. ఉన్న పరిస్థితిని వివరించాం. మరోసారి వారిని చర్చలకు పిలవండి అని ఈ సందర్భంగా సీఎం జగన్ వారికి సూచించినట్లు తెలుస్తోంది. అవసరమైతే నాతో కూడా క మార్చేవెట్టండి, చర్చిద్దాం అని సీఎం అన్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులపై కేసుల పెట్ట ఆలోచన చేయొద్దు, వారిపట్ల సానుకూలంగా వ్యవహరిద్దాం అని మంత్రుల కమిటీతో జగన్ అన్నట్లు సమాచారం. అలాగే ఉద్యోగ సంఘాలతో మరోసారి సమావేశమై అన్ని అంశాలపై చర్చించాలని సూచించారు. అంతకీ పెచ్చుమీరితే ఏం చేయాలో అప్పుడు ఆలోచిద్దామన్నట్లు తెలుస్తోంది.

విఘా వర్గాలు ఏమయ్యాయి..?

ఉద్యోగ సంఘాలు ఇంత పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చి విజయవాడలో ర్యాలీ చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు, విఘా వర్గాలు ఏమయ్యాయని సీఎం జగన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అసలు ర్యాలీ వ్యవహారాలలో పోలీసులు ఏం చేస్తున్నారన్న దానిపై కూడా దృష్టిపెట్టాలని మంత్రుల కమిటీకి సూచించినట్లు తెలుస్తోంది. అంత పెద్ద ఎత్తున జిల్లాలు దాటి ఉద్యోగులు వస్తుంటే జీసీసం సమావేశం లేదా, వ్యవస్థలో జన్ని లోపాలు ఉన్నాయా అని సీఎం జగన్ అసహనం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. పీఆర్సీ అంశంలో ఏం చేయాలనే అంశంపై ఆలోచన చేయాలి, అప్పటి వరకు ఉద్యోగులతో కలిసి చర్చలు జరిపే ప్రక్రియను చేపట్టాలని వారికి సూచించారు.

సమ్మెపై చర్చ..

ఉద్యోగ సంఘాలు 6వ తేదీ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన సమ్మెపై కూడా ఈ సందర్భంగా చర్చించినట్లు తెలుస్తోంది. చలో విజయవాడ కార్యక్రమం వియజవంతమైన నేపథ్యంలో ఆ స్ఫూర్తితో 6 అర్ధరాత్రి నుండి సమ్మెకు ఉద్యోగుల సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో సమ్మె నిర్వయం సరైంది కాదని, ఉద్యోగులకు తెలియజెప్పాలని సజ్జల, బొత్సకు సూచించారు. ప్రజలకు సేవ చేయడం కోసం చేసే ఉద్యోగం.. ప్రజలను ఇబ్బంది పెట్ట విధంగా ఉండకూడదని, కరోనా కష్టకాలంలో ప్రైవేట సంస్థల్లో పనిచేసే వారికి సగం వేతనం కతే విధించారు. ఇదే విషయాన్ని వారికి అర్థమయ్యే రీతిలో చెప్పాలన్నారు. కొంత మందికి ఆసలు ఉపాధే లేకుండా పోయింది, లోటు బడ్జెట్‌లోనూ మనం ఉద్యోగులకు పూర్తి వేతనం అందించాం, విధినిర్వహణలో మేనులుబాటులు కల్పించాం, ఇవన్నీ చర్చల సందర్భంలో వారికి వివరించాలని సూచించారు.

అర్థంచేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తిచేయాలని, ఆ దిశగా సీఎం జగన్ వారికి సూచించినట్లు సమాచారం.అలాగే ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, సాధన కమిటీలతో మనసు విప్పి మాట్లాడే ప్రయత్నం చేయాలని వారికి సూచించారు.

అదేవిధంగా ఎస్మా చట్టం ప్రయోగిస్తారంటూ ఉద్యోగులను రెచ్చగొట్టే వ్యాఖ్యలను అధ్యక్షోవాలన్నారు. మంచి వాతావరణంలో చర్చలు జరిగేలా చూడాలన్నారు. మరోసారి ఉద్యోగసంఘాలతో చర్చించకూడదా వారు అర్థం చేసుకోకపోతే అప్పుడు ఏం చేయాలి? ఎలా చేయాలి అనే విషయంపై ఆలోచన చేద్దామని వారితో చెప్పినట్లు తెలుస్తోంది.

ఉద్యమహోరులో గోదావరి ఝరి!

కాకినాడ, ఆంధ్రప్రభ : విజయవాడలో జరిగిన ఉద్యోగుల ప్రదర్శనకు గోదావరి జిల్లాల్నుంచి ఉద్యోగులు పోటెత్తారు. పోలీసుల ఆంక్షలు, నియంత్రణల్ని ఉద్యోగులు లెక్కచేయలేదు. ఉభయగోదావరి జిల్లాల్నుంచి 20వేల మందికి పైగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లా నుంచే 15వేల మంది ఉద్యోగులు విజయవాడ తరలిళ్ళారు. తూర్పుగోదావరి నుంచి మరో ఐదువేల మంది విజయవాడకు చేరుకున్నారు. గత రెండ్రోజులుగా ఉద్యోగ సంఘాల నాయకులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. మండల స్థాయి నుంచి నాయకుల్ని అదుపులోకి తీసుకున్నారు. పలువుర్ని హౌస్ అరెస్టులు చేశారు. తూర్పుగోదావరిలో ఆరొందల మందికి నోటీసులు జారీ చేశారు. 315మందిని ఇళ్ళకే పరిమితం చేశారు. పశ్చిమలో 980మందికి నోటీసులిచ్చారు. ఆరొందల మంది వరకు హౌస్ అరెస్టులకు గురయ్యారు. జాతీయ రహదారి మొత్తాన్ని దిగ్బంధనం చేశారు. ఎక్కడికక్కడ పికెట్లు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఉద్యోగ సంఘాల నాయకుల్తో పాటు ఉద్యోగులకు కూడా హెచ్చరికలు జారీ అయ్యాయి.సామూహికసెలవుల కోసం ఇచ్చిన దరఖాస్తుల్ని ఉన్నతాధికారులు తిరస్కరించారాం. అయినప్పటికీ అంక్షలన్నింటిని అతిక్రమించి ఉద్యోగులు ఈ ప్రదర్శనకు హాజరయ్యారు.సోమవారం తెల్లారేసరికి గోదావరి జిల్లాలకు చెందిన వేలాదిమంది విజయవాడలో ప్రత్యక్షమయ్యారు. వాస్తవానికి హాజరైన వారికంటే సుమారు రెండురెట్లు మంది వివిధ ప్రాంతాల్లో వివిధ కారణాల్తో నిలిచిపోవాల్సొచ్చింది. ముఖ్యంగా జాతీయ రహదారిపై టోల్‌గేట్ల వద్ద ఉద్యోగుల్ని పోలీసులు అపేశారు. వారి వాహనాల్ని ముందుకు కదలనివ్వలేదు. అయితే ఉద్యోగులు పెద్ద సంఖ్యలో రైళ్ళను వినియోగించుకున్నారు. బుధవారం రాత్రి నుంచి విజయవాడ వైపు వెళ్ళే రైళ్ళను పట్టుకుని ప్రయాణించారు.

దీంతో గురువారం గోదావరి జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాల్నీ బోసిపోయాయి. ఒకరిద్దరు మినహా ఉద్యోగులు కనిపించలేదు. ఉన్నతాధికారులు మాత్రమే తంచనేగా కార్యాలయాలకు హాజరయ్యారు. పాఠశాలల్నీ ఉపాధ్యాయులు లేక తూతూ మంత్రంగా నిర్వహించారు. విజయవాడలో ఉద్యోగుల ప్రదర్శన విజయవంతం కావడంతో జిల్లాల్లో మిగిలిన ఉద్యోగుల పెద్దెత్తున హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. స్థానికంగా కూడా ప్రదర్శనలు జరిపారు. విజయవాడ ప్రదర్శన విజయవంతానికే గుర్తుగా ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. నాన్ ఎ్వనానికి ఈ ప్రదర్శన విజయవంతం అవుతుందన్న ఆశల్ని ఉద్యోగులు వదిలేసుకున్నారు. కానీ బుధవారం రాత్రి నుంచి పరిస్థితి మారింది. పోలీసుల ఆంక్షలు, ఉన్నతాధికారుల నియం త్రణలు అధికం కావడంతో ఆరునూరైనా.. నూరు ఆరైనా తమ పట్టుదల ప్రదర్శించాలన్న పంతానికి ఉద్యోగులెళ్ళారు. ఈ కారణంగానే మహిళా ఉద్యోగు కూడా పెద్దసంఖ్యలో విజయవాడకు ప్రయాణం కట్టేశారు.

చర్చలకు సిద్ధమే!

- ఆందోళనలు, ధర్నాలు, సమ్మెలతో ఒరిగేదేమీ లేదు
- ఉద్యోగసంఘాలతో మాట్లాడేందుకు సిద్ధమే
- నూతన పీఆర్‌సీ వల్ల జీతాలు తగ్గలేదు
- ఐఆర్ అంటే పద్దీలేని రుణం లాంటిది
- సీఎస్ సమీర్‌శర్మ



అమరావతి, ఆంధ్రప్రభ: ఆందోళనలు, ధర్నాలు, సమ్మెల వల్ల ఉద్యోగులకు ఒరిగేదేమీ లేదని చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. సమీర్ శర్మ అన్నారు. చలో విజయవాడలో ఉద్యోగ సంఘాలు నూతన పీఆర్సీ కారణంగా జీతాలు తగ్గుతున్నాయన్న ఆరోపణలకు సీఎస్ స్పందించారు. గురువారం సాయంత్రం ఏపీ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సమస్యలున్న మాట నిజమేనని.. అయితే చర్చింపి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. సమ్మెకు వెళ్లడం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. ఉద్యోగ సంఘాలతో మాట్లాడేందుకు తాము ఎప్పుడూ సిద్ధమేనని సీఎస్ స్పష్టం చేశారు. ఉద్యోగులకు కావాల్సింది ఏంటో చెబితే కూర్చొని మాట్లాడతామని తెలిపారు.దయచేసి ఉద్యోగులు సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు సమన్వయం ఉంటే మంత్రుల కమిటీ ఉందని, ఏదైనా రిపోర్ట్ తయారు చేసి పరిష్కారం ఆలోచిద్దామని సూచించారు.

పాత పీఆర్‌సీతో కొత్త పీఆర్‌సీని పోల్చి చూడండి..

పాత పీఆర్‌సీతో కొత్త పీఆర్‌సీని పోల్చి చూడాలని సీఎస్ సూచించారు. పే స్లిప్‌లో 10 రకాల అంశాలు ఉంటాయని వాటన్నింటినీ మాస్టే జీతం పెరిగిందన్నారు. కొత్త పీఆర్‌సీ వల్ల ఎవరి జీతం కూడా తగ్గలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా11వ పీఆర్‌సీలో 27 శాతం ఐఆర్‌ను 30 నెలలపాటు ఇచ్చారన్నారు.ఉద్యోగులకు ఐఆర్ రూపంలో రూ.18 వేల కోట్లు ఇచ్చామన్నారు.

కరోనా వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయన్నారు. రెండున్నర ఏళ్లుగా మధ్యంతర భృతి ఇస్తున్నామని సీఎస్ అన్నారు.ఐఆర్ అంటే ముందస్తు సర్దుబాటు అని, పీఆర్సీ ఆలస్యం అయితే ఇస్తారని పేర్కొన్నారు. మధ్యంతర భృతి అనేదాన్ని ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేయాలన్నారు. ఐఆర్ అనేది పద్దీలేని రుణం లాంటిదని సీఎస్ వివరణ ఇచ్చారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు ఐఆర్ ఇవ్వాలంటే భయపడే పరిస్థితి వస్తుందన్నారు. ఐఆర్ ప్రభుత్వానికి గుదిబండ కాకూడదన్నారు. అయినా.. తెలంగాణలా ఏపీ ప్రభుత్వం డీఏ ఇవ్వలేదని ఐఆర్ ఇవ్వడం జరిగిందన్నారు.తెలంగాణలా ఏపీ కూడా డీఏ ఇస్తే ప్రభుత్వానికి రూ.10 వేల కోట్లు మిగిలేదని సీఎస్ అన్నారు. కొత్త పీఆర్సీ వల్ల ప్రభుత్వంపై రూ.10 వేల కోట్ల రూపాయల భారం పడుతుందని సీఎస్ వెల్లడించారు.

మీ ఆవేదన అర్థమైంది

(మొదటి పేజీ తరువాయి)

కాదు..కోవిడ్ వేళ ప్రభుత్వానికి సహకరించాలి.. చర్చలకు మరోసారి అవకాశమిస్తున్నామని ప్రభు త్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థి తులలో పీఆర్సీపై ప్రభు త్వం మంచి నిర్ణయం తీసుకుందని సజ్జల అన్నారు. ఉద్యోగుల ఆవేదన ప్రభుత్వం గుర్తించింది కనుకే మరోసారి చర్చలకు ఆహ్వానించాలని నిర్ణయించామన్నారు. ఉద్యమం లో అసాంఘిక శక్తులు, రాజకీయాలు చేసేవాళ్లకు అవకాశం ఇవ్వద్దని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యా యులకు చాలా మేలు చేశాం... కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి భరోసా కల్పించామన్నారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం ఎన్నికల ఉద్యోగులసంఖ్య పెరిగిందన్నారు. టీచర్లకు సంబంధించి అనేక మంచి నిర్ణయాలు తీసుకున్నాం... ఉద్యోగుల ఆవేదన, ఆక్రోశాన్ని ప్రభుత్వం గుర్తించింది కాబట్టే, వాటిని పరిష్కరించేందుకు చర్చలకు ఆహ్వానిస్తున్నామని పునరుద్ఘాటించారు. ఉద్యోగ సంఘాలను చర్చలకు రమ్మని వారికి ఆహ్వానం పంపాము న్నారు. అయితే ఉద్యోగ సంఘాలు ముందుగా నిర్ణయించిన విధంగా ఛలో విజయవాడ కార్యక్రమం జరిగింది. అక్కడ జరిగింది, ఉద్యోగ సంఘాల నేతల ఉపన్యాసాలు అన్నీ చూస్తే, మేం ఏదైతే ముందునుంచి హెచ్చరిస్తున్నామో అదే కనబడింది వ్యాఖ్యానించారు. సమస్యను పరిష్కరించుకునే బదులు మరింత జఠిలత చేసుకునేలా ఉద్యోగుల ప్రదర్శన సాగింది. బలప్ర దర్శనలా కనిపించిందన్నారు. ఓట్ల రాజకీ యాలను ప్ర స్తావిస్తూ కొందరు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడటం సరికాదన్నారు. ఈరోజు ప్రోగ్రామ్ అంతా జరిగిందంటే ప్రభుత్వ ఉదారేనతే కారణమన్నారు. ఉద్యోగులు అందరూ ఎడ్యుకేటెడ్ కాబట్టే ఉద్యమం ప్రశాంతంగా ఉంటుందని భావిస్తున్నాం. అయితే భవిష్యత్తులో అసాంఘిక శక్తులు ప్రవేశించే స్కోప్ ఇవ్వదల్చని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కోవిడ్ పరిస్థితులలో సమ్మెకు వెళ్లే ప్రజాబహిరంగ ఎఫెక్ట్ కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుంది. ప్రభుత్వ బాధ్య తే కాదు ఉద్యోగుల బాధ్యత కూడా .ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సియంత్రణ చర్యలు తప్పవ న్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఛలో విజయవాడ కార్యక్రమం నేపథ్యంలో పలు వురు మంత్రులు స్పందించారు. ఉద్యోగులకు మేలు చేయడానికే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నా వారు. ఈ విషయాన్ని ఉద్యోగులు అర్థం చేసుకుని చర్చలకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల మేలుకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కరోనా సమయంలో ఆందోళనలు సరి కాదన్నారు. మంత్రుల కమిటీ చర్చలకు ఎప్పుడూ సిద్ధమే అన్నారు. ఉద్యోగులూ ప్రభుత్వంలో ఒక ముఖ్య భాగమన్నారు. కొత్త వేతనాల ప్రాసెస్ తర్వాత అపమానదం సరికాదు.. అందువల్ల ఉద్యోగులంతా ఆలోచించాలన్నారు. ఆందోళన, సమ్మె ప్రతిపాదనలు విరమించాలని విజ్ఞప్తి చేశారు.

చర్చలకు సిద్ధం కావాలి - మంత్రి బొత్స

ఉద్యోగులకు సమస్యా సమన్యలుంటే వాటిపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మొదటి నుంచీ చర్చలకు ప్రభుత్వమే సానుకూలంగా ఉంది. మేమ మొదట్లోనే జఠిలతో ఉన్నామని ఉద్యోగులు విమర్శించడం సరి కాదు. కొత్త జీతాలు ప్రాసెస్ చేశాక జీతాలు అపమని చెప్పడం భావ్యం కాదు. నిజానికి ఉద్యోగుల ఆందోళనపై ప్రభుత్వం, పోలీసులు పూర్తి సంయమనంగా వ్యవహరిం చారు. ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న నారా లోకేష్ నాన్న ఆనాడు ఉద్యోగులను ఏం ఉద్దరించారనేది గ్రహించాలన్నారు.

నేడు పీఆర్సీ సాధన సమితి భేటీ

అమరావతి, ఆంధ్రప్రభ: ఛలో విజయవాడ కార్యక్రమం అనంతరం పీఆర్సీ సాధన సమితి నేతలు ఓ ప్రైవేటు హోటల్‌లో భేటీ అయ్యారు. ప్రభుత్వంపై ఐక్యంగా పోరాటం చేయాలని నిర్ణయించాయి. ఈ నేప థ్యంలో శుక్రవారం మరోసారి సచివాలయంలో అన్ని సం ఘాలు సమావేశమై ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని ఉద్యో గ సంఘాల నేతలు వెల్లడించారు. సమ్మె ఎమయం దగ్గర పడుతున్న తరుణంలో ఈ సమావేశం కీలకం కానుంది.

NELCAST LIMITED

CIN : L27109AP1982PLC003518

Regd. Office: 34, Industrial Estate, Gudur - 524 101. **Tel:** 08624 - 251266.
Fax: 08624 - 252066. **Website:** www.nelcast.com **Email:** nelcast@nelcast.com

31 డిసెంబర్, 2021తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్వతంత్ర & ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

(₹ లక్షలలో)

క్ర.సం.	వివరాలు	స్వతంత్ర						ఏకీకృత					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలు		మునిపటి సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలు		మునిపటి సంవత్సరం
		31.12.2021 అడిట్ చేయబడ్డ	30.09.2021 అడిట్ చేయబడ్డ	31.12.2020 అడిట్ చేయబడ్డ	31.12.2021 అడిట్ చేయబడ్డ	31.12.2020 అడిట్ చేయబడ్డ	31.03.2021 అడిట్ చేయబడ్డ	31.12.2021 అడిట్ చేయబడ్డ	30.09.2021 అడిట్ చేయబడ్డ	31.12.2020 అడిట్ చేయబడ్డ	31.12.2021 అడిట్ చేయబడ్డ	31.12.2020 అడిట్ చేయబడ్డ	31.03.2021 అడిట్ చేయబడ్డ
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	23710.08	24202.15	18898.74	66738.08	39637.56	61985.13	23710.08	24202.15	18898.74	66738.08	39637.56	61985.13
2	నికర లాభం పన్నుకు ముందు పొందాల కార్యకలాపాలు మరియు అసాధారణ అంశాల నుండి*	283.66	465.75	771.01	1067.26	288.80	1228.79	283.66	465.75	771.01	1067.26	288.80	1228.79
3	నికర లాభం పన్నుకు తరువాత పొందాల కార్యకలాపాలు మరియు అసాధారణ అంశాల నుండి*	208.05	336.42	613.37	746.97	239.87	904.18	208.05	336.42	613.37	746.97	239.87	904.18
4	పన్ను తరువాత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం	201.31	307.23	605.89	702.07	194.97	991.17	201.31	307.23	605.89	702.07	194.97	991.17
5	ఈక్విటీ వాటా మూలధనం (యూనిట్ విలువ రూ. 2/- చొప్పున పూర్తిగా చెల్లించబడ)	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02
6	ఐఆర్ ఈక్విటీ (అడిట్ చేసిన ఆస్తి బ్యాలన్స్ షీట్‌లలో చూపిన విధంగా)						41269.46						41269.46
7	ప్రతి వాటా ఆర్జనలు రూ. 2/- చొప్పున (క్రమానుకూల కొరకు మరియు వార్షికీకరించబడినవి)												
	బేసిక్	0.24	0.39	0.71	0.86	0.28	1.04	0.24	0.39	0.71	0.86	0.28	1.04
	డైల్యూటెడ్	0.24	0.39	0.71	0.86	0.28	1.04	0.24	0.39	0.71	0.86	0.28	1.04

గమనిక :

సెబి (డిస్క్లోజర్ అండ్‌రిక్వైర్మెంట్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల యొక్క సవివర సమూనా యొక్క పొడిగింపు పై తెలుపబడినది. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సమూనా స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్సైట్‌లు: www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ వెబ్సైట్ www.nelcast.com పై లభించును.

* కంపెనీ వారిచే పై కాలాలలో సమీక్షించబడిన ఏవేని అసాధారణ అంశాలు ఏవీ లేవు.

For Nelcast Limited

Place : Chennai
Date : 02.02.2022

P. Deepak
Managing Director